https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



పేజీలు : 12 మంగళవారం సెప్టెంబర్ 26-2023 https://vijayamdaily.com

# కాంగ్రెస్‌కు 78 సీట్లు ఖాయం..

## రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే




- ఎవరికి భయపడొద్దు.. అండగా మేముంటాం
- కార్యకర్తలకు అండగా నిలబడేందుకు మేమంతా సిద్ధం
- కాంగ్రెస్ ది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం
- కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను ప్రజలు దాచుకోండి
- మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.. 100 రోజుల్లో పథకాలు అమలు చేస్తాం
- విలేకర్ల సమావేశంలో స్పష్టం చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- కాంగ్రెస్ పార్టీలో చేరడం నా అదృష్టం: తుమ్మల
- విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ చెలగాటం: పొంగులేటి

3లో..



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 74 నుంచి 78 సీట్లు గెలుస్తున్నామని, భారీ మెజారిటీతో తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, ప్రజలు కనే కలలన్నింటిని అమలు చేసి చూపించే ప్రభుత్వం రాబోతుందన్నారు.

---

## ఖమ్మం ఖిల్లా..

# కాంగ్రెస్ జిల్లా..

- జిల్లాలో కాంగ్రెస్ తిరుగులేని శక్తి
- కాంగ్రెస్ అదరణకు బీఆర్ఎస్ బెంబేలు
- కార్యకర్తల కష్టం వల్లే కాంగ్రెస్ బలమైన శక్తిగా మారింది
- కేసీఆర్ కుటుంబం రాష్ట్ర సంపద మొత్తం లూటీ చేశారు
- అందరం కలిసి పని చేస్తాం: తుమ్మల
- అన్ని వర్గాలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి: పొంగులేటి

2లో..



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
ఖమ్మం ఖిల్లా..కాంగ్రెస్ జిల్లా అని, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాలో పూర్తి బలంగా మారిపోయిందని, ఖమ్మం జిల్లా రాజకీయ ముఖ చిత్రం మార్పుకు నాంధి పలికిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవలే హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరగా,



## ప్రజా ఆశీర్వాదమే

# నా బలం..

- ప్రజా బలంతో నాలుగోసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెడతా
- సామాన్యుడికి పట్టం కట్టింది మీరే
- కత్తులు దూసుకున్నోళ్లే.. కలిసిపోతున్నారు..
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

6లో..

(సత్తుపల్లి-విజయంన్యూస్)
ప్రజా ఆశీర్వదామే నాకు బలమని, ప్రజా బలంతో వరసగా మూడు సార్లు గెలిచిన నన్ను ప్రజలు మరోసారి అశీర్వదించి నాల్గొవ సారి గెలిపిస్తారని, అసెంబ్లీకి పంపిస్తారని సత్తుపల్లి

# ఖమ్మం ఖిల్లా..కాంగ్రెస్ జిల్లా

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన సోమవారం తొలిసారిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి అడుగుపెట్టేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ  ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని, గత ఎన్నికల్లోనే మనం చూపించడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా అన్నట్లుగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ రాష్ట్రం అనే విధంగా చూపించే బాధ్యత మనందరి పై ఉందన్నారు. మరో ఇద్దరు నాయకులు మనకు తోడు అయ్యారన, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరికతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందన్నారు. చాలా మంది నాయకులు, కార్యకర్తలు




కష్టపడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పదికి పది అసెంబ్లీ స్థానాలు గెలవడానికి కష్టపడ్డారని తెలిపారు. కార్యకర్తల కష్టం, మీ చెమట వలనే నేడు కాంగ్రెస్ ఖమ్మం జిల్లాలో బలంగా ఉన్నదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ యస్ బెంబేలు ఎత్తుతుందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు . ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఉందని తుమ్మల ,పొంగులేటి చేరిక మరింత శక్తిగా మారిందని అన్నారు .బిఆర్ఎస్ ను చూసి కాంగ్రెస్ ఆగం అవుతుందని సీఎం కేసీఆర్ అంటున్నారని కాంగ్రెస్ నేతలు, కొత్తగా పార్టీలో చేరేవారిని చూసి బిఆర్ఎస్ ఆగమవుతుందని బీఆర్ యస్ కు చురకలు అంటించారు . తండ్రి, కొడుకు, కూతురు, మేనల్లుడు దిక్కు తోచక నాలుగు దిక్కుల తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. మద్యం, డబ్బు , అధికారం ఉపయోగించి బిఆర్ఎస్ రానున్న ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో వనరులు, ప్రజాస్వామ్యం అన్ని ప్రమాదంలో పడ్డాయని, మనం రాష్ట్రం తెచ్చుకుంది వనరులు, ఉద్యోగాలు అన్ని పేదలకు చెందాలని సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. కానీ నేడు అలా జరగడంలేదు. మోసపూరిత హామీలతో బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ మభ్య పెడుతున్నాడని విమర్శించారు. రాష్ట్ర ప్రజలందరినీ తాకట్టు పెట్టి 5 లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని ఆరోపించారు. తొమ్మిదిన్నర సంవత్సరాల బడ్జెట్, 5 లక్షల కోట్ల రూపాయల అప్పు వనరులు సంపద మొత్తం లూటీ చేశారని, అందుకే అందరికీ అన్ని వర్గాలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి పేదవాడి ఇండ్లు కట్టుకోవాలి అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రైతులకు వరికి క్వింటాల్కు మద్దతు ధరపై అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వాలి అన్నా, ఎకరానికి 15 వేల రైతు భరోసా కావాలన్న కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. ఆరోగ్యశ్రీ 10 లక్షలు వరకు పెంచాలి అన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, ప్రతి పేదవాడు చదువుకోడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని సూచించారు. మహిళల సాధకరిత కోసం కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, గ్యాస్ ధర తగ్గాలి అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, అంతే గానీ కెసిఆర్ లాగా రాష్ట్ర సంపద దోపిడీ కోసం అధికారంలోకి రావాలని అనుకోడం లేదన్నారు. రాష్ట్ర సంపద, వనరులు పేదలకు పంచడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలి అనుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ లోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ  సాదరంగా స్వాగతం చెపుతూ...అందరం కలిసి పని చేస్తాం. అని మీకు సభా వేదికగా చెపుతున్నానని స్పష్టం చేశారు. ఈరోజు వరుణుడు కూడా మనలను ఆశీర్వదించారని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.





## సంజీవరెడ్డి భవనం నాకు దేవాలయం లాంటిది: తుమ్మల

40ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కున్నానని, కానీ బీఆర్ఎస్ లో నాకు క ష్టం వచ్చిందనగానే హక్కున చేర్చుకుని, కార్యకర్త నుంచి అగ్రనాయకత్వం వరకు నన్ను కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కోరడం నాకేంతో గర్వకారణంగా ఉందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. నాలుగు దశాబ్ధాల రాజకీయ జీవితంలో మచ్చలేని మనిషిగా, ప్రజాజీవితంలోనే ఎక్కువ కాలం పనిచేశానని అన్నారు. ప్రజలకు ఏం కావాలో గుర్తించి ఆ సమస్యను పరిష్కరించి, జిల్లా అభివద్దే లక్ష్యంగా పనిచేశానని అన్నారు. 40ఏళ్ల తరువాత మొదటి సారి కాంగ్రెస్ కార్యాలయంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని, నాకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ్ రెడ్డి భవనం దేవాలయం లాంటిదన్నారు. అందులో అడుగుపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం అందరం కలిసి పనిచేసేందుకు ప్రయత్నం చేస్తానని, కచ్చితంగా అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేట్లు తాకనిచ్చేదే లేదు : పొంగులేటి

అవినీతి పాలనతో ప్రజల సొమ్మును స్వలాభం కోసం ఉపయోగిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేట్లు తాకనిచ్చేదే లేదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. పదికి పది స్థానాలను ఖమ్మం జిల్లాలో కచ్చితంగా గెలవబోతున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చే విధంగా నాతో పాటు తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో చేరామని, నాలుగు శక్తులు కలిసిన తరువాత మాయమాటల సర్కార్ ఇంటిదారి పట్టడం ఖాయమన్నారు. ప్రజలందరు ధైర్యంగా ఉండాలని, ఏ ఒక్కరికి ఇబ్బంది జరిగినా పదినిమిషాలలో మీ ఇంటి ముందు ఉంటామని స్పష్టం చేశారు.

---

## వెంకీట్యాతండాలో గణపతి నిమర్జనం వేడుకలు...
### లోహిత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ...

(కారేపల్లి విజయం న్యూస్)

వారం రోజులపాటు అంగరంగ వైభవంగా వెంకీట్యా తండాలో నిర్వహించిన గణపతి ఉత్సవాల వేడుకలు సోమవారం ముగిశాయి. డీజే పాటలు, బంజారా డాన్సుల నడుమ గణేష్ మహారాజ్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిపారు. వినాయక ఊరేగింపులో పాల్గొన్న మహిళలకు లోహిత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలు నాయక్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన గణనాధుని శోభాయాత్ర సాయంత్రం ఐదు గంటల వరకు అంగరంగ వైభవంగా సాగింది. మహిళల డాన్స్ లు చిన్నారుల కేరింతలు యువకుల కేరింతల నడుమ ఉత్సవానికి ముగింపు పలికారు. గ్రామంలో ఊరేగింపు అనంతరం కారేపల్లి సమీపంలోని బుగ్గ వాగులో గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జగన్ నాయక్, ప్రేమ్ కుమార్, రాహుల్, కుమార్, విష్ణువర్ధన్, రాకేష్, రాజేష్, ఇంద్రజిత్ నాయక్, హర్షవర్ధన్, అఖిల్, విక్రమ్, హేమంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు..



ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పోరేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను  చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# కాంగ్రెస్‌కు 78 సీట్లు ఖాయం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలేవ్వరు ఆదైర్యపడోద్దని, మన ప్రభుత్వమే వస్తుందని, మీ సమస్యలన్నింటికి పరిష్కరించే ఇందిరమ్మ ప్రభుత్వంను ఏర్పాటు చేసుకోబోతున్నామని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం సోమవారం తొలిసారిగా ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంకు వస్తున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తో కలిసి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోనే కాదు..ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు హామీలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలందరు కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను మూడు నెలల పాటు దాచుకోవాలని సూచించారు. మూడు నెలల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, ఆ ప్రభుత్వంలోని మొదటి 100 రోజుల్లో ఆ ఆరు పథకాలను గ్యారంటీగా అమలు చేస్తామన్నారు. దాచుకున్న కార్డులను తీసుకుని వస్తే కచ్చితంగా ఆరు పథకాలను ప్రజలకు అందే విధంగా ప్రభుత్వ పరిపాలన ఉంటుందన్నారు. అందించకపోతే కార్డులను పట్టుకుని ప్రభుత్వాన్ని నిలదీసే హక్కు మీకు ఉంటుందన్నారు. ఆ పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం రానీవ్వబోదని, ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం రెండుగా విభజించబడిందని అన్నారు. తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర సంపద, వనరులను, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఒక పక్షం తయారవుతుంటే, రాష్ట్ర సంపదను, వనరులను దోచుకోవడానికి ముఠాగా తయారైన బీఆర్ఎస్ పార్టీ మరొక పక్షం తయారైందని విమ్మర్శించారు. బీఆర్ఎస్ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల సంపద ప్రజలకు చెందే విధంగా పనిచేయాలనే ఆలోచనతో విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలనుకునే వారంతా కాంగ్రెస్ పక్షం వైపు వస్తున్నారని అన్నారు. మద్యం, డబ్బు, అధికారం అడ్డం పెట్టుకొని ప్రజల ఓట్లను కొంటామని అహంకారంతో విర్రవీగుతున్న టిఆర్ఎస్ ఒక పక్కన ఉంటే...ప్రజలు, వారి ఆలోచన, వారి ఓటు, వారి గౌరవం, వారి సమస్యల పరిష్కారంతో పాటు ప్రజాస్వామ్యం కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ఒక పక్కన నిలబడుతున్నారని తెలిపారు. ఇలా జరుగుతున్న యుద్ధంలో ధర్మం నిలబెట్టాలని, న్యాయాన్ని గెలిపించాలని కాంగ్రెస్ చూస్తున్నదని పేర్కొన్నారు. అంతిమంగా న్యాయం గెలుస్తుందని, ఆ గెలుపు కాంగ్రెస్ విజయమవుతున్నదని అన్నారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్స్ అమలు చేయరని, తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ తరుపునా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆరు గ్యారంటీ స్కీమ్ లను ఎలా అమలు చేస్తారని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ను ప్రశ్నిస్తున్నారని, ఎలా చేస్తామో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత చూపిస్తామన్నారు. వరంగల్లో ప్రకటించిన రైతు డిక్లరేషన్, హైదరాబాద్ సభలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్, చేవెళ్లలో ప్రకటించిన దళిత డిక్లరేషన్ అన్నీ కూడా అమలు చేస్తామన్నారు. అవి మేనిఫెస్టో లో పెడతామని, కానీ ఈ 6 గ్యారంటీ లు 100 రోజుల్లో అమలు పరుస్తామన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ తో పాటు ప్రతి ఒక్క విద్యార్థికి 5 లక్షల విద్య సహాయం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి మండల కేంద్రంలో 15 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తామని, ప్రతి గ్రామం నుండి ఇంటర్నేషనల్ స్కూల్ కి వెళ్లడానికి విద్యార్థులకు రవాణా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని సూచించారు. విద్య, వైద్యంపై కాంగ్రెస్ కు బాధ్యత ఉందన్నారు. రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంటి స్థలం ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వచ్చి ఇచ్చేటు వంటి గ్యారెంటీ కార్డులను ప్రతి ఒక్కరూ ఈ కార్డు మూడు నెలలు దాచుకోవాలని కోరారు. ఆరు గ్యారెంటీ కార్డులను ఎలా అమలు చేస్తారని బి ఆర్ ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఎలా అమలు చేస్తామంటే బిఆర్ఎస్ పాలకుల మాదిరిగా రాష్ట్రాన్ని దోపిడీ చేసి దాసుకోబోమని, . తెలంగాణ సంపదను ప్రజలకు పంచుతాం కాబట్టే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు.

ఈ దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించే అపారమైన అనుభవం బడ్జెట్ పై అవగాహన ఆలోచన మేధాసంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వానికి వీటిని అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తెలుసన్నారు. ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసి, లోతుగా అధ్యయనం చేసిన తర్వాతనే గ్యారెంటీ కార్డులు ప్రకటన చేశామని అన్నారు. ఆశా మాషీగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించినట్లుగా మా ఆరు స్కీమ్ లను ప్రకటించలేదన్నారు.

## ఆరు పథకాలను చూసి ఆగమాగమవుతున్న కేసీఆర్ కుటుంబం

కాంగ్రెస్ నాయకులు మాటలు నమ్మి ఆగం కాకండి అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అంటున్నారని, ప్రజలు ఏమి ఆగం కావడంలేదు మీరు, మీ కొడుకు, అల్లుడు, బిడ్డ కాంగ్రెస్ హామీలు చూసి ఆగమాగము అవుతున్నారని, నాలుగు దిక్కులు నలుగురు పరుగెడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వదిలి వచ్చిన అధికారాన్ని ప్రజల కోసం వినియోగిస్తామని, ప్రతి రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వబోమని స్పష్టం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం పేదల నుంచి బలవంతంగా గుంజుక్కున్న భూములు అప్పనంగా, అక్రమంగా అమ్మిన భూములపై చట్టపరంగా చర్యలు తీసుకొని ఆ భూములను వెనక్కి తీసుకొని తిరిగి పేద ప్రజలకు అందిస్తామన్నారు. చేవెళ్లలో జరిగిన సభలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు.

## ఎవరు భయపడోద్దు..అందరి అండగా ఉంటాం: భట్టి

ఈ రోజు నుండి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు అందరికీ అండగా ఉంటామని, చీమ చిటుక్కుమన్నా మేము వాలిపోతామని భరోసానిచ్చారు. . అధికార పార్టీ వేధింపులకు కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు భయపడొద్దని, ఎదురొడ్డి నిలబడాలని సూచించారు. ప్రతి కార్యకర్తకు మేమంతా అండగా ఉంటామన్నారు. భయపడోద్దని, భయపెట్టే విధంగా తయారు కావలన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పుడు కార్యకర్తలను, నాయకులను ఇబ్బందులు పెట్టే ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరడం నా అదృష్టం: తుమ్మల

40ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజల కోసం, ప్రజా జీవితం కోసం, జిల్లా అభివద్ది కోసం పనిచేశానని, నాజీవితం మొత్తం ప్రజా జీవితానాకి అంకితం చేశానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిబద్దత కల్గిన వ్యక్తిగా, శ్రీరాముడి దయవల్ల అభివద్దే ద్యేయంగా, పల్లేలు బాగుండటేమే లక్ష్యంగా పనిచేశానని అన్నారు. ఇప్పటికి అదే లక్ష్యంతో ఉన్నానని తెలిపారు. నేను ఎక్కడ పనిచేసిన, ఎప్పుడు పనిచేసిన ప్రజల కోసం, స్థానిక అవసరాల కోసం, సమస్యల పరిష్కారం కోసం పనిచేశానని, ఎప్పుడు నా స్వలాభం కోసం, నా స్వార్థం కోసం పనిచేయలేదనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తున్నానని అన్నారు. నా జీవితం మొత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు చూసినవారేనని, నా గురించి అందరికి తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని, దేవాలయం లాంటి సంజీవరెడ్డి భవనంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. నాకు కష్టమొచ్చినప్పుడు నాకు అండగా ఉండి, నాతో నడిచిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. టిక్కెట్ రాకపోతే నాకు భరోసానిచ్చి, దైర్యం చెప్పి, కాంగ్రెస్ లోకి రావాలని కార్యకర్తల నుంచి డిల్లీ పెద్దల వరకు నా వద్దకు వచ్చి కలిసి మాట్లాడి దైర్యం చెప్పి, భరోసానిచ్చిన వారందరికి నా ప్రేమ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. దీంతో నాకు మరింత బాధ్యత పెరిగిందని, ఖమ్మం జిల్లా ప్రజల కోసం, పార్టీ బలోపేతం కోసం నిరంతర శ్రమజీవిలా పనిచేస్తానని అన్నారు.



## సీఎం కేసీఆర్‌కు చెంపపెట్టు : పొంగులేటి

గ్రూప్-1ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం కేసీఆర్ కు, ఆయన మోసపూరిత అవినీతి ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని మాజీ ఎంపీ, ఎన్నికల కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. యువత, నిరుద్యోగులు చాలా కష్టపడి, తల్లిదండ్రులు కూలీనాలో చేసుకుని సంపాధించిన ప్రతి పైసాను, అప్పులు చేసి విద్యార్థులను కోచింగ్ లకు పంపిస్తే, బాధ్యత గల ప్రభుత్వం, నిరుద్యోగులకు, యువకులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం తమ స్వార్థం కోసం, పైసల కోసం పేపర్ లీక్ లు చేసుకుందని, నిరుద్యోగులను, యువతను నిలువున మోసం చేసిందన్నారు. మంత్రుల కోసం, ప్రజాప్రతినిధుల కోసం, కొందరు అధికారులతో కుమ్మకై విద్యార్థుల జీవితమైన పరీక్ష పేపర్లను లీక్ చేసి అవినీతి, అక్రమ పాలనకు తెరలేపిన సీఎం కేసీఆర్ కు ప్రభుత్వాన్ని పాలించే హక్కు ఉందా..? అని ప్రశ్నించారు. పదో తరగతి పరీక్షల నుంచి గ్రూప్-1 పరీక్ష వరకు పేపర్ లీకేజీలను చేస్తూ విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చేలగాటమాడిన ప్రభుత్వాన్ని దింపేసే హక్కు ఉందా..? లేదా..? అని ప్రశ్నించారు. నిరుద్యోగులు, యువతీయువకులు ఎవరు ఆదైర్యపడోద్దని, రాబోయే మూడు నెలల్లో కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, మొదటి సంవత్సరంలోనే ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలను భర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. దేశంలోనే ఐటీ లో తెలంగాణ నెంబర్ వన్ అని చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం పదోతరగతి పరీక్షల్లో పాస్ అయిన విద్యార్థులను పెయిల్ అని రిజల్ట్ లో ఇవ్వడంతో 25 మంది విద్యార్థులు బలిదానాలు చేసుకున్నారని, ఆ విద్యార్థుల ఉసురు సీఎం కేసీఆర్ సర్కార్ కు తగలదా..? అని శాపనార్థం చేశారు. ఇది మాటల ప్రభుత్వమే కానీ, చేతల ప్రభుత్వం కాదని, రాబోయే మూడు నెలల్లో చేతల ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్, వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, రాందాసు నాయక్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా అనుబంద సంఘం అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, ఎడ్లపల్లి సంతోష్, దొబ్బల సౌజన్య, ఎస్.కె.హుస్సెన్, బానోతు బాలాజీ నాయక్, బాలగంగాదర్ తిలక్, అదినారాయణ, సున్నం నాగమణి, సాదురమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

04 ఖమ్మం మంగళవారం సెప్టెంబర్|26|2023
Visit on web site : www.vijayamdaily.com
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
vijayam_daily vijayam_telugu vijayam_news
విజయం

# ఐటి రిటర్న్ సమర్పించండి

## విలేకర్ల సమావేశంలో ఆదాయ పన్ను కమీషనర్ బి.బాలక్రిష్ణ

**ఖమ్మం సెప్టెంబరు,25(విజయంన్యూస్):** ఆదాయ పన్ను చెల్లింపుదారులకు కొత్త నిబంధనలపై అవగాహన కల్పించి సరైన సమయంలో ఐటి రిటర్న్ సమర్పించేలా చర్యలు తీసుకొని, కొత్త నిబంధనలపై విస్తృత స్థాయిలో ప్రచారం గావించడం ద్వారా స్వచ్ఛంద సంస్థలు ఫామ్ 10ఎ తప్పనిసరి సమర్పించాలని ఆదాయపు పన్ను(ఎగ్జెమ్షన్స్) కమిషనర్ బి.బాల కృష్ణ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరం సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కమీషనర్లు సదస్సుకు విశిష్ట అతిథులు ఎపి, తెలంగాణ, ఒడిస్సా ఆదాయపు పన్ను(ఎగ్జెమ్షన్స్) కమిషనర్ బి బాల కృష్ణ, ఆదాయపు పన్ను (మినహాయింపులు) హైదరాబాద్ రేంజ్ జాయింట్ కమీషనర్ వి కోటేశ్వరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చిన వారందరూ పన్ను చెల్లించే విధంగా, ఐటి రిటన్స్ పై అవగాహన సదస్సు పన్నుల చెల్లింపులో పారదర్శకత పెంచేందుకే సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. స్వచ్ఛంద, ఆధ్యాత్మిక సంస్థలకు సంబంధించి ఆదాయపు పన్ను చట్టంలో ఇటీవల చేసిన సవరణలపై అవగాహన కల్పించే



లక్ష్యంతో ఐటి శాఖ ఆధ్వర్యంలో ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. స్వచ్ఛంద, ధార్మిక సంస్థల ఆదాయ పన్ను మినహాయింపులు, చెల్లింపు చట్టంలో చేసిన నూతన మార్పు, ఫామ్ 10ఎ దాఖలు చేయడానికి గడువు పొడిగింపుపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేకంగా స్వచ్ఛంద సంస్థలను ప్రభావితం చేసే చట్టంలో కొత్త నిబంధనలను తెలియజేసారు. పన్ను చెల్లింపుల్లోను, రాయితీ పొందడంలో తలెత్తే చిక్కులను, ప్రత్యేకించి సంస్థల నిర్వహణపై ప్రభావంచూపే అంశాలపై అమూల్యమైన సూచనలు, సలహాలు అందజేశారు. స్వచ్ఛంద సంస్థలు సమర్పించే పత్రాలలో ఫామ్ 10ఎ ప్రధానమైనదన్నారు. దరఖాస్తు దాఖలు చేయడానికి గడువు పొడిగింపు వంటి ప్రధాన అంశాల మీద సుదీర్ఘంగా చర్చించారు. ఈనెల 30న నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేయని పక్షంలో ఐటి చట్టం సెక్షన్ 115టిడి ప్రకారం 45 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది అన్నారు. ప్రధాన ట్రస్ట్ మెంబర్ పన్ను చెల్లింపుకు బాధ్యులు అవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛంద, ఆధ్యాత్మిక సంస్థల నిర్వాహకుల సమస్యలు, అపోహలు, అనుమానాలను నివృత్తి చేశారు. సంస్థల నిర్వాహకుల సందేహాలకు స్పష్టమైన వివరణను ఇస్తూ సదస్సుకు హాజరైన వారికి విలువైన సమాచారం అందించారు. ధార్మిక రంగంలో ఇన్‌కంట్యాక్స్ చెల్లింపు, రాయితీలలో పారదర్శకతను ప్రోత్సహించడానికి శాఖ నిబద్ధతను ప్రతిబింబించేలా, నిబంధనలకు అనుగుణంగా ఈ సదస్సును సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పన్నుల ఎగ్జెమ్షన్స్ లో పూర్తిస్థాయిలో చైతన్యపరిచారు. సంస్థలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సామాజిక సేవలను కొనసాగించేలా ప్రోత్సాహం అందించారు. ఆదాయపు పన్ను అధికారి కె సాయి శంకర్ నేతృత్వంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఔట్‌రీచ్ కార్య క్రమానికి ఇంకమ్‌టాక్స్ అధికారులు సిద్ధం విజయ్ కుమార్, సూర్యనారాయణ మూర్తి, ఇంకమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ కె ప్రసాదరావు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గిరిజనుల వ్యవసాయాభివృద్ధికి గిరివికాస్ పథకం

**ఏన్కూరు, సెప్టెంబర్ 25(విజయం న్యూస్):** గిరిజనుల వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం గిరివికాస్ పథకాన్ని అమలు చేస్తున్నదని ఎండిఓ వేణుమాధవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బియ్యం తండా గిరి వికాస్ పథకం క్రింద వేస్తున్న బోర్ మోటార్ ను ఎండిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండిఓ వేణుమాధవ్ మాట్లాడుతూ మండలానికి ఈ పథకం కింద 89 మోటార్లు మంజూరు కాగా ఇప్పటివరకు 80 పూర్తయ్యాయని, మిగతావి త్వరలో పూర్తి అవుతాయన్నారు. ఈ పథకం క్రింద బోర్ మోటార్, విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గిరి వికాస్ పథకం గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. గిరిజనులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎండిఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సిహెచ్.సూరయ్య, ఈసీ రాజశేఖర్, టిఏ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు..

## పార్టీ కండువలు కప్పి స్వాగతం తెలిపిన మంత్రి పీఏ రవికిరణ్

**(ఖమ్మం-విజయం న్యూస్)** ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి సుమారు 50 కుటుంబాలు గుత్తా రవికుమార్, దొంతు సత్యనారాయణ, గుండ్ల ముత్తయ్య, కాంపాటి రవికుమార్, కాంపాటి జమలయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశంమేరకు మంత్రి పీఏ రవికిరణ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. చేరిన వారిలో జమ్మిశెట్టి ఉపేందర్, ఎర్ర వెంకటరెడ్డి, గాజుల బూసి, గాజుల చంటి, గాజుల కృష్ణ, కొమ్ము కాటయ్య, కాంపాటి పవన్ కళ్యాణ్, నారపాక మురళి, ఆరింపుల రేణమ్మ, జమ్మిశెట్టి నరేష్, ఎర్ర వెంకటరెడ్డి, జయరాజు, నారపాక, సంఘపొంగు రాము, సంఘపొంగు శీను, గాజుల మహాలక్ష్మి, గాజుల ప్రసన్న, గుండ్ల సంగులు, గుండ్ల అప్పమ్మ తదితరులు ఉన్నారు.

# వినాయక నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేయండి

- అధికారులకు సూచించిన కలెక్టర్
- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ, కమీషనర్



**ఖమ్మం, సెప్టెంబర్ 25(విజయంన్యూస్):** వినాయక నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, కాల్వఒడ్డు, నాయుడుపేట, ప్రకాశ్ నగర్ లలోని నిమజ్జన పాయింట్ల వద్ద ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిమజ్జన పాయింట్ల వద్ద పూర్తి రక్షణచర్యలు తీసుకోవాలని అన్నారు. లైటింగ్, క్రేన్లు, రిలీజింగ్ క్లాంప్ లు, బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద పోలీస్, మునిసిపల్, ఈతగాళ్లతో పాటు వాలంటర్ల ఏర్పాట్లు చేయాలన్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. నిమజ్జనం సజావుగా జరగడంతోపాటు, నిమజ్జనం తర్వాత విగ్రహాలతో సమస్యలు తలెత్తకుండా తగుచర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. శోభాయాత్ర, నిమజ్జనంలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, అదనపు డిసిపి కెఆర్ కె. ప్రసాద్ రావు, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, ఇఇ పబ్లిక్ హెల్త్ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, ఇఇ పీఆర్ కెవికె. శ్రీనివాస్, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ స్వామి, జిల్లా అగ్నిమాపక అధికారి సూర్యప్రకాష్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, మునిసిపల్ డిఇ నవ్యజ్యోతి, తహాశీల్దార్లు సిహెచ్. స్వామి, రామకృష్ణ, స్థంభాద్రి ఉత్సవ సమితి ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# దరఖాస్తుదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చేయాలి

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్25(విజయం న్యూస్):**

దరఖాస్తు దారుల సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తును స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం కాచీరాజు గూడెంకు చెందిన ఎస్.కె.నవాబ్ ఖమ్మం- కొరవి రోడ్ మీద పోయో నీళ్లను డ్రైనేజిగా మలచి మా ఇంటి ముందుకు వచ్చే విధంగా మలిచారని, దానివల్ల మాఇంటి ముందు నీరు నిలిచి ఉండడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని, అట్టి డ్రైనేజిని మరొవైపు మళ్లించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పంచాయితీ అధికారికి ఆదేశించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంకు చెందిన కర్నాటి త్రివేణి తన భర్త సరేష్ (లేటు) తన అత్త, మామాల వద్ద నుండి నా భర్త వాటాగా రావలసిన ఆస్థి విషయంలో తగు సమాచార ఇప్పించి న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు సమాచారం నిర్ణీత వ్యవధిలోగా అందించేలా ముచ్చర్ల జె.పి.ఎస్‌కు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కలెక్టర్ జిల్లా పంచాయితీ అదికారిని ఆదేశించారు. కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంకు చెందిన ఎన్.సూరయ్య సర్వేనెం.200 కాలిబాట దారి ఉందని, అట్టి దారి నుండి తమ పొలంకు వెల్లుటకు చింతనిప్పు విశ్వనాథం అడ్డుకుంటున్నారని అట్టి దారి మార్గాని సర్వే చేయించి దారి



మార్గం చూపించగలరని సమర్పించిన దరఖాస్తును, కూసుమంచి మండలం గట్టుసింగారంకు చెందిన కె.సౌజన్య తన తాతగారు పసుపు కుంకుమ క్రింద తనకు గట్టు సింగారం సర్వేనెం.211లో 16 కుంటల భూమిని ఇవ్వడం జరిగిందని, అట్టి భూమిని తనకు సమాచారం లేకుండా జుజ్జులరావుపేటకు చెందిన పడిశాల నాగమ్మపేరుపై బదలాయించినారని అట్టి భూమికి సంబంధించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడిని ఆదేశించారు. కామేపల్లి మండలం జోగ్గుడెంకు చెందిన జర్పుల కాంతి తనకు 2022 సంవత్సరం నుండి వృద్దాప్య పింఛను పొందుచున్నానని, కాని ప్రస్తుతం అట్టి పింఛను అకౌంటును హెూల్డ్‌లో పెట్టడం జరిగినదని అట్టి సమస్యను పరిష్కరించి తనకు ఫింఛను అందేలా చూడగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం డిస్ట్రిక్ లీడ్‌బ్యాంక్ మేనేజర్‌కు ఆదేశించారు. ముదిగొండ మండలం యడవల్లి గ్రామంకు చెందిన చెరుకుపల్లి రామారావు తన కుమార్తె చెరుకుపల్లి నిహారిక 13 సంవత్సరాల వయస్సు కలిగినదని, పుట్టకతో మాటలు రావని, వికలాంగుల కోటాలో పింఛను ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును ఆన్‌లైన్ చేయించి తగు చర్య నిమిత్తం ముదిగొండ ఎంపిడిఓకు ఆదేశించారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంకు చెందిన లింగం నాగరాజు తాను వికాలాంగుడనని, 2018 సంవత్సరంలో సదరం సర్టిఫికేట్ పొందియున్నానని, తనకు వికలాంగుల ఫించను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎంపి.డి.ఓ తల్లాడును ఆదేశించారు. మధిర మండలం కృష్ణాపురం గ్రామంకు చెందిన ఎన్.భారత తనకు ఖాలీస్థలం కలదని అట్టి స్థలంలో ఇంటిని నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగినదని తనకు గృహలక్ష్మి పథకం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎంపి.డి.ఓ మధిరను ఆదేశించారు. అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, జిల్లా అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.

# నూతన ఓటర్ నమోదు, జాబితా సవరణలపై దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించండి




ఖమ్మం సెప్టెంబర్ 25(విజయంన్యూస్):

నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్పష్టమైన జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఎస్ ఎస్ ఆర్ 2023 లో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్పష్టమైన జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని తెలిపారు. నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ ఎస్ ఆర్ 2023 లో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణల కొరకు ఫారం 6, 7, 8 ల ద్వారా దరఖాస్తు క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేస్తామని, నూతన ఓటరు నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో ఫోటో ఓటరు జాబితా పై ఇంటింటికి వెళ్లి జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి వివరాలు సేకరించి జాబితా తయారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై జిల్లా వ్యాప్తంగా వివిధ పద్ధతులలో ప్రజలను చైతన్యవంతం చేసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఫోటో ఓటరు జాబితా తయారీకి చర్యలు చేపడుతున్నామని, ఎస్ ఎస్ ఆర్ 2018, 2019 ప్రకారం ఓటరు జాబితా పరిశీలించడంపై చర్యలు తీసుకుంటున్నామని, ఓటరు జాబితా పై ప్రతి వారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లను ఓటరు జాబితాలో ప్రత్యేక మార్కింగ్ ద్వారా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అధికారుల సమన్వయంతో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కె. శ్రీరామ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఆశాల సమ్మె ప్రారంభం

**ఏన్కూరు, సెప్టెంబర్ 25(విజయం న్యూస్):**

తెలంగాణ ఆశా వర్కర్స్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం నుండి నిరవధిక సమ్మె ఏన్కూరు మండలంలో ప్రారంభమైంది. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బానోత్ అమల పూలమాలలు వేసి మండలంలో సమ్మెను ప్రారంభించారు. ఈ సమ్మెలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు సమ్మెబాట పట్టడానికి కేసిఆరే కారణమని అన్నారు. ఈ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ కార్యకర్తలు ఈనెల 11వ తేదీ నుండి సమ్మె చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా ఈ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి అనేక వినతి పత్రాలు ఇచ్చినా, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు చేసినా దున్నపోతు మీద వాన కురిసినట్టుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని అనేక దఫాలుగా ఉద్యమాలు చేస్తుంటే కార్మికులపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఈ రాష్ట్రంలో కార్మికుల యొక్క బలం ఈ ప్రభుత్వానికి రుచి చూపిస్తామని అన్నారు. కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిశాయని అన్నారు. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీల, ఆశ వర్కర్ల సమస్యలను, గ్రామ పంచాయతీ వర్కర్లకు గత సమ్మెలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేదంటే కార్మికులంతా ఏకమై ప్రగతి ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, ఆరికాయలపాడు ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలకు గ్రాండ్ వెలకమ్

## భారీ ర్యాలీతో కాంగ్రెస్ ఆఫీస్ కు మాజీ మంత్రి తుమ్మల
## ఒక తాటిపైకి జిల్లా అగ్రనేతలు
## పార్టీ శ్రేణుల్లో యమజోష్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం తొలిసారిగా ఖమ్మం జిల్లాకు రాగా ఆయన అనుచరులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 16న హైదరాబాద్ లోని సీడబ్ల్యూసీ సమావేశం సందర్భంగా ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా కండువ కప్పి స్వాగతం పలికిన మల్లిఖార్జున ఖర్గే తుమ్మల నాగేశ్వరరావుకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అయితే పార్టీలో చేరిన అనంతరం తొలిసారిగా సోమవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన తుమ్మల నాగేశ్వరరావుకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం గ్రామం శ్రీసిటిలోతన క్యాంఫ్ కార్యాలయంకు చేరుకున్న తుమ్మల నాగేశ్వరరావును పాలేరు నియోజకవర్గంతో పాటు ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి అనుచరులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభినందనలు తెలిపారు. తుమ్మల వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆయన అప్యాయంగా పలకరించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. భారీగా జనం మోటర్ సైకిళ్లపై, కార్లలో తరలిరావడంతో శ్రీసిటి ప్రాంగణం కార్యకర్తలతో నిండిపోయింది. సాయంత్రం తరువాత సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ శ్రీసిటికి వచ్చి తుమ్మలను కలిశారు. అక్కడ నుంచి ఓపెన్ టాఫ్ జీప్ లో భారీ ర్యాలీగా ఖమ్మం నగరానికి చేరుకున్నారు. సుమారు 10వేల వాహనాలతో భారీ ర్యాలీ జరిగింది. కాగా ఖమ్మం నగరంలోని కాల్వోడ్డు వద్ద తుమ్మల, భట్టి, సంభాని, పొంగులేటికి నగర కాంగ్రెస్ కమిటీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు చేరుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగరకమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ తుమ్మల నాగేశ్వరరావును పార్టీ కార్యాలయంలోకి సాధరంగా స్వాగతం పలికారు.



### జోష్‌లో పార్టీ శ్రేణులు

ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలోని సంజీవరెడ్డి భవనానికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తొలిసారిగా వస్తున్న నేపథ్యంలో జరిగిన ర్యాలీలో ఖమ్మం జిల్లాకు చెందిన అగ్రశేణి నాయకులు ఒకే వేదికపై ఉండటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సహం నెలకొందనే చెప్పాలి. అంతేకాకుండా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఒక వేదికపై వర్గాలకు అతీతంగా అందరు కుర్చోవడం, అందరు కలిసి పనిచేస్తున్నామని చెప్పడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ వచ్చిందనే చెప్పాలి. గతంలో కాంగ్రెస్ మీటింగ్ అంటే గొడవలు, వ్యక్తిగత నినాదాలు ఉండేవి. కానీ ఇప్పుడు ఒకే ఒక్క నినాదం జై కాంగ్రెస్..జైజై కాంగ్రెస్.. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లు తప్ప మరో నినాదం వినిపించకపోవడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే నాయకులు కలిసి ఉంటే కచ్చితంగా రాబోయే రోజుల్లో 10కి పది స్థానాలు గెలవడం ఖాయమన్నారు. . తుమ్మలతోపాటు సీఎల్పీ నేత భట్టి ,కాంగ్రెస్ ప్రచార కమిటీ కో- చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీని అనుసరించారు.. ఒకరకంగా చెప్పాలంటే భట్టి ,తుమ్మల ,పొంగులేటిలు ఒకే వేదికపై కనిపించడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నయా జోష్ కనిపించింది




బ్రహ్మ ,విష్ణు ,మహేశ్వరుడి గా పోల్చారు కొందరు కాంగ్రెస్ నేతలు. ఈ జోష్ ఇలానే కొనసాగితే ఖమ్మంలో కాంగ్రెస్ కు తిరుగుండదని పరిశీలకుల అభిప్రాయం, చూద్దాం ఏమిజరుగుతుందో..!



# ప్రజా ఆశీర్వాదమే నా బలం

(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ధీమావ్యక్తం చేశారు. సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో రూ.41 లక్షల రూపాయల విలువ గల అంతర్గత రహదారుల నిర్మాణం కి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులిచ్చి, తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లలో చేయలేని పనులను కెసిఆర్ 9 ఏళ్లలో చేసి చూపించారని అన్నారు. సామాన్య కార్యకర్తగా సామాన్య కుటుంబంలో పుట్టిన నన్ను మూడుసార్లు ఆశీర్వదించి శాసనసభకు పంపారని గుర్తు చేసుకున్నారు. నాలుగోసారి మళ్లీ ఇదే ఆదరణ చూపిస్తారని ఆశిస్తూ మీ ముందుకు వచ్చానని, ప్రజలు ఆశీర్వదించి నాల్గోసారి గెలిపించాలని కోరారు. ప్రజల అకాంక్షను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. నాయకులంతా ఒక పక్కన ఉన్నా , నా పక్కన ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. రాజకీయ పదవుల కోసం కొందరు నాయకులు గతంలో ఒకే పార్టీలో ఉండి ఒకరిని ఒకరు ఓడించుకునీ కత్తులు దూసుకున్నారని, ఇప్పుడు పదవుల కోసం వాళ్లే ఇప్పుడు కలిసి నాపైకి వస్తున్నారని, ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.. ఎంతమంది వచ్చినా సరే ప్రజాబలం ప్రజా ఆశీర్వాదంతో నాలుగోసారి గెలిచి శాసన సభలో అడుగు పెడతానని ఎమ్మెల్యే సండ్ర ధీమా వ్యక్తం చేశారు.

# తగ్గని రేంజ్.. తరగని క్రేజ్

## విగ్నేశ్వరుడుకి వెంకట్ గౌడ్ పూజలు
## ఇల్లందు పట్టణంలో విస్తృతంగా గణేష్ మండపాల సందర్శన
## కొలువుతీరిన మండపాలకు రూ. 5 నుంచి 10 వేల ఆర్థిక విరాళం
## సంబరపడుతున్న మండల నిర్వాహకులు, యువత



(ఇల్లందు-విజయంన్యూస్)

ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ రేంజ్ తగ్గలేదు.. క్రేజ్ తరగలేదు. వినాయక నవరాత్రుల సందర్భ ంగా ఇల్లందు మున్సిపాలిటీలో కొలువుదిరిన గణేష్ మండపాల వద్దకు వెళ్లి మండప నిర్వా హకులను పలకరిస్తూ గతంలో లాగానే ప్రతి మండపానికి రూ.5వేల నుంచి రూ.10 వేల వరకు ఆర్థికంగా విరాళం అందజేస్తున్నారు. క్షణం తీరిక లేకుండా పట్టణ శివారు నుండి పట్టణంలో ఉన్న గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో కలసి అన్నదాన కార్యక్రమ ంలో పాల్గొంటున్నారు. యువత తమ అభిమాన నాయకుడితో సెల్ఫీలు దిగుతూ శాలువాలు కప్పుతూ తమ అభిమానం ఆనందాన్ని చాటుకుంటున్నారు. కొన్నిచోట్ల మహిళలు పూలతో స్వాగతాలు పలుకుతూ పూల వర్షం కురిపిస్తున్నారు. మండపాల్లో కొలువుదీరిన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి పండితుల ఆశీర్వాదాలు తీసుకుంటు న్నారు. ఆయన క్రేజ్ ఏంతలా ఉందంటే దూరం నుండి కారు బండి నెంబర్ 6666 చూడగానే వెంకటన్న వచ్చారు... అని పరిగెత్తుకుంటూ దగ్గరకు వస్తున్నారు. ప్రతి వినాయకుడి మండపాల వద్ద యువత, మహిళలు గుమ్మి కొడుతూ ఘన స్వాగతం పలుకుతున్నారు. కాగా గణేష్ నవరాత్రులు, దసరా ఉత్సవాలకు మారుపేరు మడత వెంకట్ గౌడ్ అని చెప్పుకోవాలి. ఎంతమంది నాయకులు వచ్చిన ఆయనలా కార్యక్రమాన్ని నిర్వహించలేరు.. ప్రజల మనసులను గెల వాలేరన్న విషయాన్ని పట్టణ ప్రజలు నిజాన్ని నిర్భయంగా తెలియజేస్తున్నారు. ఇల్లందు పేరు ఇతర జిల్లాలకే కాకుండా రాష్ట్రవ్యా ప్తంగా ఉత్సవాలకు పెట్టింది పేరుగా మారు మోగించారంటే కేవలం అది వెంకట్ గౌడ్ హయంలోనే నన్న విషయాన్ని గుర్తు చేసుకు ంటున్నారు. రానున్న ఎన్నికల్లో వెంకట్ గౌడ్ చరిష్మా కచ్చితంగా ఉండబోతుందని, తామం తా తమ అభిమాన నాయకుడు వెంట నడుస్తా మని పట్టణంలోని వార్డుల యువత, మహిళలు స్పష్టంగా తెలియజేస్తున్నారు.